SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao at the Andhra Patrika press
OCLC: 6664526
Volume 71, number 16 (Jan 6, 1978)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక



6-1-78
75 పైసలు

# ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]

శుక్రవారం : 6–1–'78
పింగళనామ సం. మార్గశిర బ. ద్వాదశి
సంపుటము 71 : సంచిక 16

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక


అట్టమీద బొమ్మ:
'చిలిపి కృష్ణుడు' అక్కినేని

**కథలు సీరియల్ కథలు:**

ఆమె నిర్ణయం ... 16
పి.పి. హిమబిందు ... 6
రాగమాలిక ... 28

**వ్యాసాలు, శీర్షికలు :**

ఉత్తరాలు—4, లోకం పోకడ — 6, ధర్మపథం — 13, ఫిలాసఫీ డైరీ — 15, పందాలు 17, బైస్కోపు బాతాఖానీ 19, సినిమా—20, జి. ఎ. జి. పేజీ—22 1978 క్యాలెండర్ 24, వారఫలం—36, మా యూరోపు పర్యటన—43, హైదరాబాద్ నోట్‌బుక్—44, ప్రశ్నావళి—46, ఆడీ—ఇదీ—అన్నీ—48.


# మనలో మాట

*మా పాఠకులకు, రచయితలకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు అందరికీ మా నూతన ఆంగ్ల సంవత్సరాది పండుగ శుభాకాంక్షలు!*



రాగమాలిక సీరియల్ రచన చేసిన శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్ గారు భర్త 'ఉద్యోగరీత్యా చిత్తూరు జిల్లా బుచ్చిన్యారీలో వుంటున్నారు. పుట్టింది హైదరాబాద్‌లోనైనా విద్యాభ్యాసం అంతా గుంటూరులో జరిగింది. బి. ఏ. పట్టభద్రురాలు. వివాహం 1969లో అయింది — ఇరువురు సంతానం — అమ్మాయి పేరు పద్మప్రియ, అబ్బాయి పేరు శ్రీనాథ్. వీరు కథలు, వ్యాసాలు విరివిగా రాశారు. తొలినవల 'మోహనరాగం' మంచి ప్రాముఖ్యాన్ని పొందింది. 'రాగమాలిక' శ్రీమతి పుణ్యశీల గారి రెండవ సీరియల్ రచన — ఇది మా పాఠకులకు నచ్చుతుందని అనుకొంటున్నాము.



## బైస్కోపు బాతాఖానీ

23—12—77 సంచికలో బైస్కోపు బాతాఖానీ శీర్షికలో శ్రీ వీరాజీ వ్రాసిన విషయాలు ఆలోచనా ప్రేరకంగాను, ఉత్తేజకరంగాను ఉన్నాయి. నేటి తెలుగు సినిమాల్లో వెకిలితనం చేస్తున్న అవాంఛనీయ దారుణాలను నిర్భయంగా నిర్మొహమాటంగా విమర్శించారు. సభ్యతను, ఉత్తమత్వాన్ని అభిమానించే ప్రేక్షకుల అభిప్రాయాలను ఆ వ్యాసం ప్రతిబింబిస్తోంది. ఇంకో మెట్టు ముందుకు వెళ్ళి ఫలానా చిత్రాలలో ఇలాంటి అసభ్య సన్నివేశాలున్నాయని పేరుపెట్టి చూపెడితే ఇంకా బాగుండేది.

నిర్మాతలు, దర్శకులు, పాటల రచయితలు, ప్రేక్షకులు పెద్దవారు వారు అందరూ ఈ నీచ స్థితికి బాధ్యులే.

ఆత్రేయగారితో [దసరాబుల్లోడు మంచి ఎదురులేని మనిషి వరకు] ఇలాంటి పాటల రచన ప్రారంభమయింది. ఇప్పుడు ఇలాంటివి ఎక్కువగా వేటూరి వ్రాస్తున్నారు. భవిష్యత్తులో మరొకరు వ్రాయవచ్చు. అదికాదు ప్రశ్న. ఇలాంటి పాటలు రావడానికి కారకులెవ్వరు? ఒకప్పుడు సముద్రాల, పింగళి మొదలైన వారు శృంగార గీతాలనే ఎంతో చక్కగా వ్రాశారు. ఇప్పుడుకూడ దేవులపల్లి, శ్రీశ్రీ, దాశరథి, నారాయణరెడ్డి వంటి కవులు చక్కని గీతాలు రచిస్తూనే ఉన్నారు. ఆత్రేయ, వేటూరి కూడా మహాకవులు, సిరిసిరిమువ్వ చిత్రాలలో మంచిపాటలను వ్రాసినవారే! మరి అసభ్యమైన పాటలను వీరిచేత రాయిస్తున్నవారు దర్శక నిర్మాతలా? లేక ప్రేక్షకులా?

డ్యూయెట్ సాంగ్స్‌ను నేటి యువతీ యువకులే అసహ్యించుకుంటున్నారంటే, పరిశ్రమలోని వారు ఆ విషయం అర్థం చేసుకోవాలి. ఇక పెద్దవారు వారు తమకేమీ పట్టనట్లు కళ్ళు మూసుకుని కూర్చున్నారు. వారి ఆగ్రహం మాకు తెలియచేస్తే, ఫిలిం సొసైటీలు, ఇతర సాంస్కృతిక సంస్థల ద్వారా వారికి హెచ్చరికలు, విజ్ఞప్తిపత్రాలు పంపవీలు పడుతుంది. స్వర్గీయ బి. యన్. రెడ్డి, రామబ్రహ్మం, కె. వి. రెడ్డి వంటి ప్రముఖులు తెలుగు సినిమా చరిత్రలో సువర్ణాధ్యాయం సృష్టించారు. గతాన్ని మర్చిపోయాం, కన్నడ, మలయాళ, బెంగాలీ రంగాలలోవలె ఆదర్శ చిత్రాలను తీయకపోయినా, హిందీ, తమిళ సినిమాలను కూడా అసభ్యత లో మా తెలుగు సినిమాలు బీట్ అవుట్ చేస్తున్నాయి.

(50వ పేజీ చూడండి)